మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 14 డిసెంబరు 2023 పేజీలు 8

# త్వరలోనే రచ్చబండ..
# ప్రజా దర్బార్

- కబ్జాలు బయటికి తీస్తా
- డబుల్ బెడ్ రూమ్ కోసం డబ్బులు ఇచ్చినోళ్లు పోలీసులను ఆశ్రయించండి
- దళారులు.. దందా గాళ్ళు నాకొద్దు
- జడ్చర్లకు రింగు రోడ్డు ప్రతిపాదన
- ప్రతి వార్డుకు 20 మందితో ప్రజా సహాయ బృందం
- మరో 30 ఏళ్ళు అధికారంలో ఉంటా
- ప్రెస్‌మీట్‌లో జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** అసెంబ్లీ సమావేశాల అనంతరం ప్రతిరోజు ఒక గ్రామాన్ని సందర్శించి రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకుంటానని, అదే విధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యల వినతుల స్వీకరణకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటి సారిగా జడ్చర్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేక రుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం తన కల అని, చట్ట వ్యతిరేఖంగా ఎవరు ప్రవర్తించిన కేసులు బుక్ చేయమని జిల్లా ఎస్పీని కోరినట్టు తెలిపారు. తన మనుషులే గాక, తమ పార్టీ వాళ్ళు ఎవ్వరు తప్పు చేసిన ఒప్పుకోనని, కేసులు పెట్టమనే చెప్పానని అన్నారు. గత పాలకులు అన్నింటిని దోచుకు తిన్నారని, కబ్జాలతో సహా అన్నింటిని బయటికి తీస్తానని హెచ్చరించారు. గత ఎమ్మెల్యే ఎన్నడు కూడా పట్టించుకోని ఇసుక మాఫియాపై ఉక్కు పాదం మోపుతానని అన్నారు. తమ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కృష్ణయ్యపై వచ్చిన ఇసుక రవాణా ఆరోపణల నేపథ్యంలో విచారణ జరిపి చర్యలు తీసుకోమని తానే స్వయంగా ఎస్పీకి మెస్సెజ్ పెట్టినట్టు తెలిపారు. ఈ క్రమంలోనే అసలు ఇసుక మాఫియా దొంగలు వెలుగులోకి వచ్చారని, నవాబ్‌పేట మండలం ఇప్పటూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 8 మందిపై కేసులు నమోదు చేయించినట్లు తెలిపారు. ఇకపై కూడా మిగతా 2లో

# ఈ అధికారులకు
# సమయపాలన పట్టదా

- కార్యాలయంలో కాలి కుర్చీలతో దర్శనం
- కార్యాలయం ముందు నిరీక్షించిన విశ్రాంతి ఉద్యోగస్తులు
- కలెక్టర్ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్







**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ నియోజకవర్గ కేంద్రమైన సబ్ ట్రెజరీ కార్యాలయం లో విధులు నిర్వహించే కార్యాలయ అధికారి సిబ్బంది తమ విధులను ఇష్టం వచ్చినట్లు విధులకు హాజరవుతున్నారని ఈ కార్యాలయముకు వచ్చే విశ్రాంతి ఉద్యోగస్తులు ప్రజలు వారిపై మిగతా 2లో

# సమస్యలపై పోరులో గెలుపు

- రాజకీయ చదరంగంలో ఓటమి
- అవినీతిపై యుద్ధంలో బిజెపి, బిఎస్పీలు సక్సెస్
- కసితో ఫలాలను అందిపుచ్చుకున్న కాంగ్రెస్



రైతులసమస్యపై కేసరి సముద్రంలో బిజెపిజలదీక్ష



నాగర్ కర్నూల్‌లో బిఎస్‌పి ర్యాలి

ఏపోటీలోనైనా గెలిచేది ఒక్కరేఅన్నది సర్వసాధారణం. అందులో పోరాడి ఓడేది కొందరు ఓడి గెలిచేది ఇంకొందరు. అది జీవితమైనా ఆటయినా రాజకీయమైనా ఇందులో గెలిచిన వారి సంతోషం ఒకరకమైతే తాము ఓడినా అనుకున్న మేరకు లక్ష్యం సాదించామన్న తృప్తి మరికొందరిది. ఇక ముక్కోణపు పోటీలో ఆటలో వెనకబడ్డా అందివచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడంలో విజయం సాదిస్తే ఆమజానే వేరు. ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో సరిగ్గా నాగర్‌కర్నూల్ నియోజకవర్గం ఫలితాలు అదే స్పష్టం చేస్తున్నది. గత దశాబ్ద కాలంగా స్థానిక బిఆర్ఎస్ మాజీఎమ్మెల్యే అవినీతి అణచివేత ప్రజా వ్యతిరేక విధానాలపైనా భారతీయ జనతాపార్టీ,బహుజన సమాజ్‌పార్టీలు నిరంతరపోరాటం చేసాయి. జరుగుతున్న దోపిడి దౌర్జన్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెల్లడంలో విజయం సాదించాయి. రాజకీయ చదరంగంలో వివిధ సమీకరణలు, కారణాలతో వారు ఓడిపోయారు. కలిసొచ్చిన కాలానికి నడిచొచ్చే కొడుకు అన్నట్లు రాజకీయ సునామీ, కాంగ్రెస్ కార్యకర్తల కసి కలిసొచ్చి వారి పోరాట ఫలితాలను సైతం తమ ఖాతాలో కాంగ్రెస్ వేసుకుంది. ఫలితం ఎవరికి దక్కిందన్న అంశంకాకుండా బిజెపి, బిఎస్పీలు ఏలక్ష్యంకోసం పోరాడారో ఆలక్ష్యంనెరవేరడం పట్ల మాత్రం ఆయా పార్టీల కార్యకర్తల్లో హర్షం వ్యక్త మవుతుండటం గహనార్హం.

*– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్*

**కేసరి సముద్రం ముంపు ఆక్రమణలపై బిజెపి..** నాగర్‌కర్నూల్ తాజామాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిఆయన అనుచరులు కేసరి సముద్రం చెరువు దోపిడీ ఆక్రమణలు రైతుల పొలాల ముంపుపై సుదీర్ఘపోరాటం చేశారు. రైతులకు జరిగిన నష్టంపై జాతీయ బిసి కమీషన్‌లో కేసు వేసి తమ పోరాటాన్ని పీక్‌స్థాయికి తీసుకుపోయారు. ఐతే అప్పటి అధికారులు ప్రభుత్వపెద్దల వత్తిడికి లొంగడంతో న్యాయం జరగక పోయినా జరుగుతున్న దౌర్జన్య చర్యలను మాత్రంప్రజల్లోకి బలంగాతీసుకువెల్లగలిగారు. నాగర్‌కర్నూల్ పట్టణంలోని మిగతా 2లో

## వచ్చే ఏప్రిల్ నాటికి రైతులకు
# నీళ్లు అందించాలి

- కర్నే తాండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి జిల్లా ఖిల్లా ఘణపురం కర్నే తండాల్లో నిర్మిస్తున్న కర్నే తండా లిఫ్ట్ నుంచి వచ్చే సీజన్ నాటికి రైతులకు సాగునీరు అందించాలని అధికారులు పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ పనులను పరిశీలించారు. క్షేత్రస్థాయిలోనే పనుల ప్రగతిని అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 మార్చిలో రూ: 61 కోట్లతో నిర్మాణం చేపట్టిన ఈ లిఫ్ట్ ద్వారా ఎత్తు ప్రాంతాల్లో ఉన్న 4200 ఎకరాలకు సాగునీరు అందుతుందని బిజినపల్లి మండలం ఖిల్లా ఘణపురం మండలం పెద్దమందడి మండలాలకు తాగునీరు అందుతుందని ఆయన చెప్పారు. మిగతా 2లో

## ఈ అధికారులకు సమయపాలన పట్టదా

(మొదటి పేజీ తరువాయి)

మండిపడుతున్నారు. ఎస్‌టిఓ కార్యాలయంలో సమయపాలన పాటించలేని అధికారులు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి 12 గంటల మధ్యలో వీధులకు హాజరవుతున్నారని నియోజకవర్గ నుండి ఆయా మండలాల గ్రామాల ప్రజలు తమ అవసరాల నిమిత్తమై అలంపూర్ ఎస్ టి ఓ కార్యాలయం కు వచ్చి గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని ప్రజలు ఎస్ టి ఓ కార్యాలయం అధికారులపై మండిపడుతున్నారు. నియోజకవర్గ కేంద్రంలోని స్థానికంగా ఉండాల్సిన ఎస్ టి ఓ అధికారులు స్థానికంగా ఉండకుండా జిల్లా కేంద్రమైన గద్వాల నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమైన కర్నూల్ నుండి ప్రతిరోజు విధులకు హాజరవుతున్నారు. ఉన్న కొద్దిమంది సిబ్బంది తమకు ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వర్తిస్తుంటే ఈ కార్యాలయం కు పనుల నిమిత్తమై వస్తున్న ప్రజలు అధికారులు వచ్చేంతవరకు నిరీక్షించాల్సి వస్తుందని పెన్షనర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనుల నిమిత్తమై వస్తున్న విశ్రాంతి ఉద్యోగస్తులు అనారోగ్యాలతో బాధపడుతూ చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గంటల తరబడి నిరీక్షించి కార్యాలయంలో విధులు నిర్వహించే ఎస్ టి ఓ అధికారి సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో బిపి షుగర్లతో ఉన్న మా యొక్క ఆరోగ్యాలు ఇబ్బంది పడవలసి వస్తుందని వారు అధికారులపై మండిపడుతున్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ఎస్ టి ఓ కార్యాలయంలో విధులు నిర్వహించే అధికారి సిబ్బందిపై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని కార్యాలయంలో సక్రమంగా విధులు నిర్వర్తించేటట్లు వారిపై చర్యలు తీసుకోవాలని విశ్రాంతి ఉద్యోగస్తులు ప్రజలు కోరుతున్నారు. ఇకనైనా ఎస్ టి ఓ అధికారులు స్థానికంగా ఉండి విధులకు సక్రమంగా సమయపాలన పాటించి హాజరుకావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై జోగులాంబ గద్వాల జిల్లా సబ్ ట్రెజరీ అధికారి హఫీజ్ ను వివరణ కోరగా తప్పనిసరిగా అధికారులు సమయపాలన పాటించాలని ప్రజలకు ఉద్యోగస్తులకు విశ్రాంతి సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగచేయకూడదని విచారణచేసి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## నీళ్లు అందించాలి

(మొదటి పేజీ తరువాయి)



ఖిల్లాగణపురం బ్రాంచ్ కెనాల్ నుంచి కాలువ ద్వారా నీటిని తీసుకువచ్చి ఇక్కడ నుంచి 63 మీటర్ల ఎత్తుకు నీటిని ఎత్తిపోయడం జరుగుతుందని ఆయన తెలిపారు. దాదాపు 70 శాతం పనులు పూర్తయ్యాయని మిగతా పనులను పూర్తిచేసి వచ్చే ఏప్రిల్ నాటికి సాగునీరు అందించాలని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు ఈఈ మధుసూదన్ రావు, డి ఈ నరేందర్ రెడ్డి, ఏఈ కమలహాసన్, భరత్, క్వాలిటీ డి ఈ లాల్ సింగ్, ఏ ఈ వెంకటన్న, మాజీ ఎంపీపీ క్యామ వెంకటయ్య , వెంకట్రావు, సాయిచరణ్ రెడ్డి, సురేష్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## త్వరలోనే రచ్చబండ.. ప్రజా దర్బార్

(మొదటి పేజీ తరువాయి)



ఇదే తీరులో ఇసుక రవాణా దారులపై కేసులు బుక్ చేయిస్తానని అన్నారు.

● జడ్చర్ల మున్సిపల్ కార్యాలయంలో అక్రమార్కులకు తొత్తులుగా వ్యవహరిస్తున్న అధికారులపై కేసులు నమోదు చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఎన్నో అక్రమ వెంచర్లు వెలిశాయని, వాటికి సంబంధించిన 10 శాతం భూముల్లో రాబోవు 2 నెలల్లో బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా పందుల పెంపకం దారుల నుండి తమకు ఫిర్యాదు వచ్చిందని, పందులను ఎక్కడికి తరలించారో, వాటిని ఏమి చేశారో సమాధానం చెప్పాలని కోరారు. ఇండ్లు, భవన నిర్మాణాల కోసం జడ్చర్ల మున్సిపాలిటీలో దరఖాస్తు చేసుకుంటే లంచం ఇస్తే కానీ పనులు కావడం లేదనే ఫిర్యాదు వచ్చిందని, ఇకపై మున్సిపాలిటీలో ఎవ్వరికీ రూపాయి ఇవ్వొద్దని ప్రజలను కోరారు. దగ్గరుండి పర్మిషన్ ఇప్పించే బాధ్యత తనదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టణంలోని ప్రతి వార్డుకు 20 మందితో ప్రజాసహాయ బృందం ఏర్పాటు చేస్తామన్నారు. జడ్చర్ల ఎర్రగుట్టపై గత ప్రభుత్వం నిర్మించి పంపిణి చేయని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమస్యపై ఆయన స్పందిస్తూ డబల్ బెడ్రూంల పంపిణీ విషయం జిల్లా కలెక్టర్‌తో చర్చించానని అన్నారు. ప్రభుత్వం కేవలం 12 మందికే ఇళ్లను పంపిణీ చేసిందని తెలిపారు. సమీక్షా సమావేశం నిర్వహించి మిగతా ఇండ్లను నిజమైన అర్హులకు కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డబల్ బెడ్రూం ఇళ్లలోకి వెళ్లిన వారిని చట్ట పరిధిలో ఖాళీ చేయిస్తామని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇస్తామని డబ్బులు తీసుకున్న వారిపై డబ్బులు ఇచ్చినోళ్లుపోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని సూచించారు.

● రాష్ట్రంలోని ఏ నియోజకవర్గానికి రానన్ని అభివృద్ధి నిధులను జడ్చర్లకు తీసుకురావడానికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలకు రోడ్లు వేయడం తన కలని అందుకు గానూ సంబంధిత శాఖ మంత్రితో ఇప్పటికే మాట్లాడి 100 కోట్ల నిధులు కోరినట్లు తెలిపారు. ఎప్పటినుండో జడ్చర్ల ప్రజలు బైపాస్ రోడ్డును అడుగుతు న్నారని, ఈ నేపథ్యంలో జడ్చర్ల రింగ్ రోడ్డు నిర్మాణం కోసం కేంద్రమంత్రి నితిన్ గడ్కారిని కలిసినట్లు తెలిపారు. ఇతర పార్టీల వారిని మీ పార్టీలోకి ఆహ్వానిస్తారా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ దళారీగాళ్లు..దందా గాళ్ళు తనకు అవసరం లేదని అన్నారు. ఇప్పటికే ఎంతోమంది టీఆర్ఎస్ బడా నాయకులు తనకు ఫోన్ చేశారని, వాళ్ల గురించి తెలిసి ఫోన్ ఎత్తడం లేదని చెప్పారు. నిజాయితీగా ఉండి ప్రజలకు సేవ చేయడానికి వచ్చే వాళ్లకు తను వ్యతిరేకం కాదన్నారు. మరో 30 ఏళ్ళు తను అధికారంలో ఉండబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో నెలకొన్న ప్రతి సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి తన దృష్టికి తేవాలని మీడియాను కోరారు. తమను విమర్శించే వాళ్ళు ఇకపై ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని పలువురు అధికారులు, నాయకులు అనిరుద్ రెడ్డిని కలిసి శాలువా పూలమాలతో సత్కరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రబ్బాని, బుక్క వెంకటేశం, బంగ్లా రవి, బుర్ల వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, కౌన్సిలర్ విజయకుమార్, సర్పరాజ్, పెద్ది బాలు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరులో గెలుపు

(మొదటి పేజీ తరువాయి)



డబుల్ ఇండ్ల సమస్యపై బిజెపి పోలీస్ స్టేషన్ ముట్టడి





కేసరి సముద్రం చెర్వునుండి నల్లమట్టి తరలింపు కోసం నీటిని ఖాళీచేసి ఆయకట్టు రైతుల పొట్టకొట్టారు మాజీ ఎమ్మెల్యే మర్రి. దోపిడీ పూర్తయిన తర్వాత కెఎల్ఐ నీటితో నింపి రైతుల పట్టా పొలాలను ముంచి వేశారు. పైగా రైతుల పట్టా పొలాలలో కంచెవేసేందుకు యత్నించారు. ఈ క్రమం లోనే తాము చేసే పోరాటాలకు న్యాయం జరగడంలేదంటూ ఓ దళిత రైతు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషయాన్ని తెల్పుతూ బిజెపి వేసిన పోస్టర్లు కలకలం రేపాయి. చివరికి జిల్లా రాష్ట్ర బిజెపి నేతలపైనే ఎస్సీ ఎస్టీ చట్టంకింద ఫిర్యాదుచేయించారు నాటిపాలకులు. ఇక ఈచెర్వు బఫర్‌జోన్‌లో ఎమ్మెల్యే అనుచరుల భవననిర్మాణాలపై తీవ్రపోరాటం చేశారు. నాటి ఆర్డీఓ మాజీఎమ్మెల్యే అనుచరులకు తప్పుడునాలా సర్టిఫికెట్ ఇచ్చిన విషయాన్నిసైతం వెలుగులోకితెస్తేఅతని పై చర్యలులేకపోగా అధికారపార్టీ అండతో సురక్షితంగా ఇక్కడినుండి బయట పడ్డాడు. నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు భూసేకరణలో భాగంగా ఓ రైతునుండి అవసరానికి మించి భూమిని సేకరించడం సరైన పరిహారం చెల్లించకపోవడంతో ఆత్మహత్యకుపాల్పడ్డాడు. ఈసమస్యపై బిజెపి భారీఎత్తున ఆందోళన నిర్వహించింది. డబుల్ బెడ్‌రూం ఇండ్లకు సంబంధించి కూడా భారీ ఎత్తున ఆందోళన నిర్వహించింది ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

***నల్లమట్టి అక్రమ తరలింపుపై బిఎస్‌పి, బిజెపి ఉద్యమం..*** నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలో నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనుల కోసం వివిధ గ్రామాల చెర్వుల నుండి మాజీ ఎమ్మెల్యే అండతో నల్లమట్టి తరలింపుజరిగింది. నియోజకవర్గంలోనే గాక ఇతరజిల్లాలో జరుగుతున్న పనులకుసైతం నల్లమట్టిని అమ్ముకున్నారు. ఈవిషయంలో బహుజనసమాజ్ పార్టీ, భారతీయజనతా పార్టీలు నిరంతరంపోరాటం కొనసాగించాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించకుండా ఆడబ్బు బిఆర్ఎస్‌నేతల జేబుల్లోకి వెల్లాయన్న ఆరోపణలపై భారీ ఎత్తున చేపట్టిన ఉద్యమాలతోనే నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపేరు కాస్తా నల్లమట్టి జనార్ధన్‌రెడ్డిఅంటూ విమర్శలుచేసే స్థాయికి చేరింది. నల్లమట్టి తరలింపుప వాహనాలను అడ్డుకోవడంతో ఈ రెండు పార్టీలనేతలు కార్యకర్తలపై పలుకేసులు నమోదయ్యాయి. వ్యక్తిగత దాడులకుకూడా పాల్పడ్డారు బిఆర్ఎస్ కార్యకర్తలు. బిజెపికి కేంద్ర ప్రభుత్వ నేతల అండ జాతీయ బిసి కమీషన్ సభ్యుడు ఆచారి ఉన్నాడన్నభయంతో పోలీసులు కొంత ఆచితూచి వ్యవహరించినా బహుజనసమాజ్ పార్టీవారిపై మాత్రంకర్కషంగా వ్యవహరించారు. వారిపై ఎన్నో కేసులునమోదయ్యాయి. చివరికివారి జండా దిమ్మెలను సైతం పోలీసుల చేత కూల్చివేయించివేదించారు.

***బలవంతంగా దళితుల భూముల అక్రమణపై..***

అభివృద్ధి పనులపేరిట దళితుల భూములను బలవంతంగా లాక్కున్న విషయంలో కూడా బహుజన సమాజ్ పార్టీ నిరంతర పోరాటం కొనసాగించింది. కాంగ్రెస్‌పార్టీ హయాంలో దళితులకు ఇచ్చిన భూములను నయానా భయానా లాక్కున్నారు. ఐతే అవసరాలకోసం చట్టబద్ధంగా వారితో భూములు సేరకించినా తరతరాలుగా సాగుచేసుకుంటున్న భూములకు తగిన పరిహారం ఇవ్వడంలో గత ప్రభుత్వం విఫలమైంది. గ్రామాలలో స్మశాన వాటికలు, పల్లెప్రకృతి వనాలు ఇతర అవసరాలతోపాటు నాగర్‌కర్నూల్ మెడకల్ కళాశాలకోసం సేకరించిన దళితుల అసైన్డ్ భూములకు, ప్రాజెక్టుల కోసం సేకరించిన గిరిజన గిరిజనేతర రైతుల బూములకు తగిన పరిహారం లభించలేదన్న అంశంపైనా, ప్రభుత్వ పరంగానే గాక ఎమ్మెల్యే స్వంతంగా ఇస్తానని చేసిన వాగ్దానం అమలు కాకపోవడంపట్ల కూడా బిఎస్‌పి, బిజెపిలు తీవ్ర పోరాటం చేశాయి. ఒక వైపు మాజీ మంత్రి దళిత నేత మహేంద్రనాథ్ హయాంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన భూములను లాక్కుని ఆయన లక్ష్యానికి తూట్లు పొడిచిన బిఆర్ఎస్ ఆయన విగ్రహాన్ని మాత్రంపెద్దగా ఏర్పాటుచేసి దళితులకు జరిగిన అన్యాయాన్ని మభ్యపెట్టేందుకు యత్నించడం కూడా బహిరంగరహస్యం.

***ప్రజల్లోకి తీసుకువెల్లడంలో విజయం..*** బిజెపి బిఆర్ఎస్‌నేతలు చేసిన పోరాటం వల్ల ఏమేరకు అనుకున్నపని సాదించారన్నది, రాజకీయంగా ఏమేరకు లబ్ది పొందారన్నది పక్కన పెడితే వారి పోరాటం గ్రామగ్రామాన చేసిన ప్రచారం వల్ల బిఆర్ఎస్ నేతల అక్రమాలు, దౌర్జన్యాలు అవినీతిని ప్రజల్లోకి బలంగా తీసుకువెల్లడంలో మాత్రంనూటికినూరు శాతం విజయవంతం అయ్యారనిచెప్పవచ్చు. ఇంటింటికి బిఎస్‌పి, బిజెపిలు వేర్వేరుగానిర్వహించిన కార్యక్రమంలో తమపార్టీ కార్యక్రమాలను వివరించడంతోపాటు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆయాగ్రామాల్లోని బిఆర్ఎస్ నాయకుల అవినీతిఅక్రమాలను విస్తృతంగా ప్రచారం చేశారు. దీంతో ప్రజల్లో వచ్చిన అవగాహన చైతన్యం ఈరెండు పార్టీలకు రాజకీయంగా లబ్ధిచేకూరకపోయినా తాజామాజీ ఎమ్మెల్యే ఓటమికి అదికూడా బలమైన కారణంగా చెప్పుకోవచ్చు. కాంగ్రెస్‌పార్టీ ఇక్కడ విజయం సాదించింది. ఇందులో ఆపార్టీ గాలి ఇక్కడి కార్యకర్తలు పడ్డ వేదింపులు క్యాడర్‌లో వచ్చినకసి ప్రజల్లో బిఆర్ఎస్‌ను ఢీకొట్టగలిగే ఏకైక శక్తిగా గుర్తింపు ఫలితంగా విజయంసాదించినా ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్‌పార్టీ అవినీతిపై పోరాటం చేసింది గోరంతగానే చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఎన్నికల వరకు కాంగ్రెకు నాయకత్వం వహిస్తూ వచ్చిన నేత కేవలం ప్రెస్‌మీట్‌లకు, కోర్టు కేసులకే పరిమితం కావడం ప్రస్తుం గెలుపొందిన నేత చివరి క్షణం వరకూ అధికారపార్టీలోనే ఉండటంతో బిఆర్ఎస్ అవినీతి అక్రమాలపై నేతల పోరు నామ మాత్రంగానే చెప్పవచ్చు నాయకత్వం లోపంతో కాంగ్రెస్ క్యాడర్‌కూడా బిక్కు బిక్కు మంటూ గడిపారే తప్ప పెద్దగా బిఆర్ఎస్‌పై పార్టీఆద్వర్యంలో పోరాటం చేసింది లేదనవచ్చు. ఏది ఏమైతేనేం ఫలితం ఎవరికి దక్కిందన్నది గాక నాగర్‌కర్నూల్ నియోజక వర్గంలో మాజీఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిపై భారతీయ జనతాపార్టీ, బహుజన సమాజ్‌పార్టీల పోరాటం మాత్రం వెలకట్టలేనిదిగా చెప్పుకోక తప్పదు.

## రెండో విడత పుస్తకాల పంపిణీ చేసిన ఎంఈఓ నరసింహులు



**అయిజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల పరిధిలోని అన్ని పాఠశాలలకు రెండోవిడతబుక్కులు పంపిణీ మొదలుపెట్టిన ఎంఈఓ నరసింహులు. ఎంఈఓ నరసింహులు మాట్లాడుతూ రెండో విడత పాఠ్య పుస్తకాలను ప్రతి విద్యార్థికి చేరే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకొని డ్రాపౌటు ఉన్న విద్యార్థులను డ్రాప్ అవుట్ ఉన్న విద్యార్థులను డ్రాప్ అవుట్ కాకుండా పాఠశాలకు వచ్చే విధంగా పునర్ చర్యలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు అలాగే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను ప్రతి ఒక్క విద్యార్థి అభ్యసించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. రానున్న త్రైమాసికంలో పరీక్షలు వచ్చే సమయము కాబట్టి కచ్చితంగా విద్యార్థులను వారి మేదస్సుపై శ్రద్ధ తీసుకొని తరగతి గదిలో వెనుకబడిన విద్యార్థుల ప్రత్యేక శ్రద్ధ చూపి వారికి ఇంటి పని కేటాయించి మంచి విద్యార్థులుగా తీర్చిదిద్దాలని తెలిపారు.

## జడ్చర్లకు బీఆరెస్ నాయకుల, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పిలుపు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ఉంటుందని బీఆరెస్ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు పిలుపునిచ్చారు. నవాబు పేట్ మండలం నుండి అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు యూవత ప్రతి ఒక్కరూ గులాబీ దండుగా తరలిరాగలరని మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

## బిటి రోడ్డు పనులు ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



**దామారగిద్ద మేజర్ న్యూస్ :** ఉలిగుండం నుండి నర్సాపూర్ వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించాలని బుధవారం ఉలిగుండం గ్రామస్తులు పోలీస్ శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో నారాయ ణపేట శాసన సభ్యురాలు పర్నిక రెడ్డికి విన్నతి పత్రం అంద జేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉలిగుండం నుండి నర్సాపూర్ గ్రామం వరకు గతంలో వేసినా బిటి రోడ్డు పూర్తిగా గుంతలమ యంగా అయిందని. దీనితో బాటసారులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్య దృష్టికి తీసుకువచ్చారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులుపోలీస్ శ్రీనివాస్ రెడ్డి, మహేష్, నర్సింహ తది తరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన మోసాలపై విచారణ చేపట్టాలీ

### - ప్రగతిశీల సమాజ్ పార్టీ డిమాండ్

**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అవకతవకలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విచారణ జరిపించాలని ప్రగతిశీల సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్‌ఖాదర్ డిమాండ్ చేశారు. శ్రీ ఖాదర్ తన నివాసంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కె. చంద్రశేఖర్ రావు నేతృత్వంలోని తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో భూ కుంభకోణం, ఎక్సైజ్ కుంభకోణం, పేపర్ లీక్ స్కావమ్, డబుల్ బెడ్ రూవమ్ స్కామ్ వంటి అనేక కుంభకోణాలు జరిగాయని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కుంభకోణాలపై విచారణ చేయాల్సిన సమయం ఆసన్నమైంది. సామాన్య ప్రజల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఈ కుంభకోణాలపై విచారణకు జ్యుడీషియల్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో ప్రగతిశీల సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అహ్మద్ ఖాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి సి. అనిల్ కుమార్, తారిక్ అన్వర్, కె. మహేష్, డి. రాంచంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

### - సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



**లింగాల, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లోని డాక్ సేవకుల న్యాయపరమైన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జిడిఎస్ జేఏసీ చేపట్టిన నిరువధిక సమ్మె లో భాగంగా రెండవ రోజు బుధవారం లింగాల సబ్ పోస్ట్ ఆఫీస్ ముందు గ్రామీణ తపాల ఉద్యోగులు తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ డివిజన్ అసిస్టెంట్ సెక్రటరీ రఘు, కో కన్వీనర్ రామావత్ బాలాజీ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. బిజినెస్ టార్గెట్ల పేరుతో జిడిఎస్ లకు వేధించే అన్ని పద్ధతులను ఆపివేయాలని అన్నారు. ఎనిమిది గంటల పని మరియు పెన్షన్తో సహా అన్ని ప్రయోజనాలను అమలు చేయాలని అన్నారు. రెగ్యులర్ ఎంప్లాయిస్ కు ఇచ్చినట్లు వెయిటేజీ ఇంక్రిమెంట్లు సీనియర్స్ బాంచింగ్ ఇవ్వాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజీ 5 లక్షల పెంచాలని, పెయిడ్ లీవ్ లను 180 వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. జిడిఎస్ ల తోపాటు కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. రిటైర్డ్ జిడిఎస్ అందరికీ హదక్ పెన్షన్ మంజూరు చేయాలి. ఇన్సెంటివ్ కమిషన్ పద్ధతి రద్దుచేసి జిడిఎస్ లు చేసే ప్రతి పనిని వర్క్ లోడ్ లోనికి తీసుకోవాలన్నారు. బిజినెస్ టార్గెట్ల పేరుతో జిడిఎస్ లో ఇష్టానికి వ్యతిరేకంగా సొంత మొబైల్ ఫోన్లు ఉపయోగించాలని ఒత్తిడి చేయడం ఆపివేయాలన్నారు. ఫేస్ బుక్, ఇంస్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్ పామ్ లను అనుసరించాలని బలవంత పెట్టకూడదన్నారు. దర్బన్ హ్యాండ్ డిజైన్లను ఉపయోగించి ల్యాప్ టాప్ లు, ప్రింటర్స్ మరియు బ్రాడ్ కాస్టింగ్ నెట్వర్క్ అన్ని సేవలు వృద్ధి చేయడానికి అన్ని బ్రాంచి పోస్ట్ ఆఫీస్ లకు స్వతహాగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోల ప్రవీణ్ కుమార్, ప్రశాంత్, అక్రమ్, కురుమూర్తి ,మనిషా, మమత తదితరులు పాల్గొన్నారు.

## అయిజ మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన అంశాలు





**అయిజ మేజర్ న్యూస్ :** జోగులంబ గద్వాల్ జిల్లా అయిజ మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపిపి నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షతన వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీడివో సాయి ప్రకాష్ ఆధ్వర్యంలో పలు విషయాలను తీర్మానించారు. అందులో కొన్ని అయిజ మండల పరిధిలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించే విధంగా ప్రయత్నం చేయాలని ఐజ మండల పరిధిలో డిగ్రీ కళాశాల మహిళ జూనియర్ కళాశాల , వసతి గృహాలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం వచ్చింది కాబట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలు మొదలుపెట్టాలని పలువురు సర్పంచులు విన్నవించారు దీని పరిగణలోకి తీసుకున్న అధ్యక్షులు అనుకున్నట్టుగానే ఉన్నతాధికారుల దగ్గరికి తీసుకెళ్లి త్వరలోనే అన్ని రకాల పనులను మొదలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తీర్మానించుకున్నారు. ఈ సమావేశంలో వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు : చిల్డ్ హెల్ప్ లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ నర్సిములు





**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** పిల్లలకు చిల్డ్ రైట్స్ అవగాహన సదస్సులో భాగంగా మహిలాభివృద్ధి శిశుసంకేమశాఖ వారు మక్తల్ మండల దండు గ్రామ శివారులోని ఇటుక బట్టిల దగర పని చేస్తున్న వివిధ రాష్ట్రాల కూలీలకు మరియు యజమానులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్డ్ హెల్ప్ లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్ నర్సిములు మాట్లాడుతూ... బాలల హక్కులను అందరూ గౌరవించాలని పిల్లల హక్కులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని బడి ఈడు పిల్లలు బడిలో వుండాలని దేశ అభవృద్ధికి పిల్లలు ప్రాముఖ్యం ఎనలేనిది అని అన్నారు,బాలల హక్కులు మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ వారు కల్పించు సదుపాయాల గురించి వివరించారు. ఐసిపిస్ కౌన్సిలర్ విజయ్ మాట్లాడుతూ బాలకార్మిక నిషేధ చట్టం 1986 గురించి వివరించి పిల్లలకు పనిజరుగు ప్రాంతంలో చదువుకునేందుకు వసతి కల్పిచలని పని జరుగుతున్న ప్లేస్ కి పిల్లలను తీసుకువెళ్ళవదని సూచించారు. సూపరవైజర్ బాలరాజు మాట్లాడుతూ 1098 ను ఉపయోగించుకునే విధానం మరియు విద్యాహక్కు చట్టం బాల వివాహనిషేదచట్టం 2006 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇటుక బట్టీల యజమాన్యం ,ఇటుక తయారీ మరియు ట్రాన్స్పోర్ట్ పని వాళ్లు పాల్గొన్నారు.

## శివ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి







**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం నార్లోనికుంట గ్రామంలో శివాంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి .గ్రామానికి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ప్రత్యేక పూజలో పాల్గొనరు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో చేపట్టారు మండల కార్యకర్తలతో కలిసి. మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేపట్టినటువంటి ఆరు.గ్యారంటీ పథకాలను తప్పకుండా అమలు అవుతాయని. ప్రజలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం. టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు అంతకుముందు. గురకొండ, నార్లోనికుంట గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్ గారికి ఘనంగా స్వాగతం పలికరు.

## ఐజ కేజీబివిను సందర్శించిన ప్యానల్ టీమ్




**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గంలో ఐజ మండల కేంద్రం లో గల కేజీబివి పాఠశాలను బుధవారం జిహెచ్ఎం బేబికళ జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ నర్సింహ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వం ఆదేశానుసారం లిప్యానల్ టీం కెజిబివి పాఠశాలను సందర్శించి పాఠశాల యొక్క స్థితి గతులను, ఉపాధ్యాయుల యొక్క బోధనను పరిశీలించడంతో పాటు. పాటశాలలో మెను. యొక్క వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేజీబీవి సిబ్బందికీ ప్యానల్ టీమ్పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహులు, భీమేశ్వర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, శివ శంకర్ రెడ్డి సంపూర్ణ, వెంకటేష్, మమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే విజయుడు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అష్టదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను బుధవారం రోజు అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకు ఆలయ చైర్మన్ చిన్నకృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్ తో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు ఆలయాల విశిష్టతల గురించి వివరించారు. అనంతరం అమ్మవారి ఆలయాల ముందు నూతన కారుకు ఎమ్మెల్యే విజయుడు ప్రత్యేక పూజలు చేయించారు వీరి వెంట చల్ల ఆగస్తే రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఇంతియాజ్, ఎర్రన్న తదితరులు పాల్గొన్నారు.

## బస్సు ఏర్పాటు చేయాలని వినతి




**రాజోలి, మేజర్ న్యూస్ :** గ్రామాల నుంచి పట్టణాలకు విద్యార్థులు, ప్రజలు వెళ్లాలన్నా బస్సులేక ఇబ్బంది పడుతున్నారని వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ పి.గార్లపాడు సర్పంచ్ భూషణం బుధవారం గద్వాల జిల్లా డిపో మేనేజర్ మంజులకు వినతి పత్రం అందజేశారు. గత ఎన్నోఏళ్లుగా మా గ్రామం మీదుగా బస్సు సౌకర్యం లేదని, ఈ మేరకు కొంకల స్టేజి నుండి ముండ్లదిన్నె, పెద్ద తాండ్రపాడు, తుమ్మిళ్ల, పడమటి గార్లపాడు, రాజోలి గ్రామాలకు బీటీ రోడ్డు ఉందని బస్సు సౌకర్యం వెంటనే కల్పించాలని కోరారు. అనంతరం డిపో మేనేజర్ మంజుల సానుకూలంగా స్పందించి త్వరలోనే బస్సు వచ్చేటట్టు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.గార్లపాడు సర్పంచ్ భూషణం, సుంకన్న, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మతల్లి సాక్షిగా మండల అభివృద్ధి చేస్తా

## - అనిరుద్ రెడ్డికి ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, ఆలయ సిబ్బంది - ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** జడ్చర్ల ఎమ్మెల్యే గా అనిరుధ్ రెడ్డి గెలుపొందిన తర్వాత మొదటి సారి మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డిని ఆలయ చైర్మన్ పూజారి పూర్ణ కుంభం తో స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు మరో 30 ఏళ్ళు అధికారంలో ఉంటానని ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం తన కల అని, చట్ట వ్యతిరేఖంగా ప్రవర్తిస్తే కేసులు బుక్ చేయమని జిల్లా ఎస్పీని కోరినట్టు తెలిపారు. తన మనుషులు, తమ పార్టీ వాళ్ళు ఎవ్వరు తప్పు చేసిన ఒప్పుకోనని కేసులు పెట్టమనే చెప్పానని అన్నారు. గత పాలకులు అన్ని దోచుకు తిన్నారని, కబ్జాలతో సహా అన్నింటిని బయటికి తీస్తానని హెచ్చరించారు. గత ఎమ్మెల్యే ఎన్నడు కూడా పట్టించుకోని ఇసుక మాఫియాపై ఉక్కు పాదం మోపుతానని అన్నారు. నవాబ్ పేట మండలం ఇప్పటూరు, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన 13మందిపై కేసులు నమోదు చేయించినట్లు తెలిపారు. ఇకపై కూడా ఇదే తీర్లో ఇసుక రవాణా దార్లపై కేసులో బుక్ చేయిస్తానని అన్నారు. మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలకు తాండా లకు బీటీ రోడ్డు మంజూరు చేసి పనులు ప్రారంభించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తామని తెలిపారు. ఇతర పార్టీల వారిని మీ పార్టీలోకి ఆహ్వానిస్తారా అన్న ప్రశ్నకు ఆయన స్పందిస్తూ దళారీ గాల్లో బంధాలు తనకు అవసరం లేదని అన్నారు. నిజాయితీగా ఉండి ప్రజలకు సేవ చేయడానికి వచ్చే వాళ్లకు తను వ్యతిరేకం కాదన్నారు. మరో 30 ఏళు ్ళ తను అధికారంలో ఉండబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. గ్రామాల్లో,నెలకొన్న ప్రతి సమస్యను వెలుగులోకి తీసుకువచ్చి తన దృష్టికి తేవాలని మీడియాను కోరారు. తమను విమర్శించే వాళ్ళు ఇకపై ఎక్కువ అయ్యే అవకాశం ఉందని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ సందర్భంగా పరిధిలోని పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు, నాయకులు అనిరుద్ రెడ్డిని కలిసి శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

## - అభినందించిన డీఈవో గోవిందరాజులు



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి నిర్వహించిన వాలీబాల్ అండర్ 14 స్కూల్ గేమ్స్ లో అచ్చంపేట పాఠశాలకు చెందిన కనిమొల్లి,శ్రీవల్లి,నవీన్ ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ పాండు తెలిపారు. వాలీబాల్ పోటీల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లాకు పేరు తీసుకొచ్చారన్నారు. మంగళవారం డీఈఓ గోవిందరాజులు విద్యార్థులను అభినందించారు. ఈ నెల 13వ తేదీలో నారాయణపేట జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఉత్తమ క్రీడాకారులగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పాండును డిఈవో గోవిందరాజులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు, ఎస్పిసి కార్యదర్శి ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ల శెట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేఖర్, చక్రపాణి, క్రీడాకారులు కనిమొల్లి, శీవల్లి ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గాదిర్యాల్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ





**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప పడిపూజ కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం నాడు వేద పండితులు మధ్య అయ్యప్ప స్వామి సన్నిధిలో పాలాభిషేకం కార్యక్రమం దిగ్విజయంగా జరిపారు మండలంలోని దీక్ష స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు అన్నదాన కార్యక్రమం ఆశీర్వదించారు అయ్యప్ప గురు స్వాములు పాడిన భక్తి భజన గీతాలు అయ్యప్ప మాలదారులు ఆలకించిన భక్తి గీతాలు కీర్తనలు ఎంతగానో ఆకర్షించే అయ్యప్ప స్వాములు నృత్యాలు ఎంతో ఆకర్షించాయి ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని స్వాములు కోరారు ఈ కార్యక్రమంలో బాలరాజ్ గురుస్వామి. శ్రీనివాస్ గురు స్వామి. గోపాల్ గురుస్వామి. రాజు గురుస్వామి. గోవర్ధన్ గురుస్వామి. హరి గురుస్వామి. గిరి.భారత్ .రాందాస్ .నరేష్ .రమేష్. కృష్ణ. స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో గంగా హారతి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని ఆంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన గంగా హారతి కార్యక్రమం దేవాలయ ప్రాంగణములో ఉన్న కోనేరులో ఈ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. కోనేరును పూలు దీపాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమానికి అంజనీమాత సేవాసమితి కార్యనిర్వహన అధ్యక్షులు మండికారి బాలాజీ , దేవాలయ అధ్యక్షులు రాజపుత్ర సునీతా బాయి, కోశాధికారి ఓబులశెట్టి హేమలత, గోరక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, బీసం ఆంజనేయులు, రాజపుత్ర జయరాం సింగ్, అనంతగిరి చారి, మణికంఠ, ఉపాధ్యక్షురాలు చంద్రకళ, హైమావతి, కన్నోజు ప్రతిమ, బీసం అశ్విని ,ఓబులశెట్టి మాధవి, శివ్వా శిరీష, సుహాసిని, స్వప్న, దేవి, సి.హెచ్.జగన్‌లు పాల్గొన్నారు. గంగామాతకు ఘనంగా పూజలు నిర్వహించి అనంతరం నక్షత్ర హారతితో గంగమ్మ తల్లికి ఘనంగా హారతి నిర్వహించారు.

సూర్య
www.suryaa.com



## ఎమ్మెల్సీ ఎమ్మెల్యేకు పుష్పగుచ్చం అందించిన ఎంపీడీవోలు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** అల్లంపూర్ నియోజకవర్గం లోని ఉన్న అన్ని మండలాల ఎంపీడీవోలు బుధవారం రోజు ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి ఎమ్మెల్యే విజయుడును కర్నూల్ లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయా మండలాలలో జరుగుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పనులపై ఎమ్మెల్యే ఎమ్మెల్సీకి ఎంపీడీవోలు వివరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లంపూర్ రాజోలి ఎంపీడీవో గోవిందరావు ,మానవపాడు ఎంపీడీవో రమణ రావు ,వడ్డేపల్లి ఎంపీడీవో రవీందర్ ఇటిక్యాల ఎంపీడీవో రాఘవ ,ఐజ ఎంపీడీవో సాయి ప్రకాష్, వడ్డేపల్లి ఎంపీ ఓ తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాజమురయ్య బ్రహ్మోత్సవాల జాతర ఆహ్వాన పత్రికలు విడుదల చేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామంలో వెలసినటువంటి ప్రజల ఆరాధ్య దైవంగా భావిస్తున్నటువంటి ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 24వ తేదీ నుండి ప్రారంభమవుతున్న శ్రీ. ఆంజనేయ స్వామి జాతర బ్రహ్మోత్సవాలకు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జిఎంఆర్ మధుసూధన్ రెడ్డిని ముఖ్య అతిథిగా ఆహ్వానించిన .చిన్నరాజమురు ఆలయ ఈవో , గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ఆహ్వానించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలు వారి చేతుల మీదుగా విడుదల చేసరు. ఈ కార్యక్రమంలో. చిన్న రాజా మూర్ కాంగ్రెస్ కార్యకర్తలు. గ్రామం ప్రజలు ఆలయ అర్చకులు ఈవో తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో బడిబాటి పిల్లల సర్వే



:గోప్లాపూర్ గ్రామంలో బడిబయటి పిల్లల సర్వే నిర్వహిస్తున్న సిఆర్పిలు

**పానగల్ (మేజర్ న్యూస్):** మండల పరిధిలోని గొప్లాపూర్ గ్రామంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో సీఆర్పీలు బడిబాటి పిల్లలను గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. పాఠశాలకు రాకుండా మధ్యలో చదువు మానేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో చర్చించారు, బడి ఈడు పిల్లలు చదువుకునేందుకు తప్పనిసరిగా పాఠశాలకు రావాలని పిల్లలను పనులకు పంపవద్దని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలను వెంటనే పాఠశాలకు పంపించాలని సూచించారు, కార్యక్రమంలో సిఆర్పిలు గోవిందు భార్గవి రమాదేవి పాల్గొన్నారు.

### ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లాలో..

# సైన్స్ ఫేర్‌ను ఘనంగా నిర్వహించాలి

- ఎఫ్.ఎల్.ఎన్, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయండి.
- విద్యా ప్రమాణాలు పెంచడానికి లోపాలను గుర్తించి సరిదిద్దడానికి ప్రణాళికబద్ధంగా కృషి చేయాలి
- కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** ఈ విద్యా సంవత్సరంలో వనపర్తి జిల్లా లో సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం ఐ.డి. ఒ.సి ప్రజావాణి హాల్లో జిల్లా విద్యా శాఖ అధికారి కే. నరహరి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మండల విద్యాధికారులు, ఆర్.సి. ఒ లు, గురుకుల, కేజీబివి పాఠశాలల ప్రిన్సిపాల్, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లు, ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణ, విద్యా ప్రమాణాలు పెంచేందుకు ఎఫ్.ఎల్ ఎన్, ఉన్నతి, లక్ష్యా కార్యక్రమాలు ఇప్పటి వరకు జరుగుచున్న పురోభివృద్ధిపై సమీక్ష నిర్వహించి పలు సూచనలు దిశా నిర్దేశం చేశారు. ఈ సారి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించేందుకు వివిధ రకాలైన కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందనీ, కమిటీ సభ్యులకు అప్పగించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందులో సైనా ఫెయిర్ నిర్వహణ కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వాటర్ కమిటీ, డిస్ప్లే అండ్ ఫర్నిచర్ , డాక్యుమెంటేషన్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ, ట్రాన్స్పోర్ట్, స్టేజ్ అండ్ డెకొరేషన్, జడ్జిమెంట్, డిసిప్లిన్ , ప్రైజ్ అండ్ సర్టిఫికేట్ వంటి పలు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేసుకొని నివేదిక ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. డిసెంబర్ 20 లేదా 21 నుండి వారం రోజుల పాటు సైన్స్ ఫెయిర్ నిర్వహించేందుకు అవకాశముందన్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో జరుగుచున్న కార్యక్రమాలను మండల విద్యా అధికారులు ఎలా పర్యవేక్షిస్తున్నారు, ఇప్పటివరకూ గుర్తించిన పురోభివృద్ధి, లోపాలు ఏమున్నాయని ఒక్కో ఎం. ఈ. ఒ వారీగా వివరాలు అడిగారు. అభ్యసన సామర్థ్యాలు పెంపొందించేందుకు ఎస్. ఈ.ఆర్.టి ద్వారా ప్రవేశపెట్టిన 5వ తరగతి వరకు ఎఫ్.ఎల్.ఎన్, 6 నుండి , 9వ తరగతి వరకు ఉన్నతి కార్యక్రమం, 10వ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు నిర్దేశించిన లక్ష్యా కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. జనవరి 10 వరకు 10వ తరగతి విద్యార్థులకు సిలబస్ పూర్తిచేసి నమూనా పరీక్షలు, ప్రిఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో, వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ సబ్జెక్ట్ లో ప్రావీణ్యత పెంచుకునే విధంగా కృషి చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ క్లాసులు నిర్వహించాలని, పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం ఏ మాత్రం తగ్గకుండా డ్రాప్ అవుట్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రేరణ తరగతులు విధిగా నిర్వహించాలని సూచించారు. మూడవ శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుదల పై నివేదికలు ఎప్పటి కప్పుడు పంపించాలని తెలియజేశారు. విద్యార్థులకు ఏకరీతి దుస్తులు అందించడంలో నిర్లక్ష్యం వహించినందుకు కలెక్టరేట్ నుండి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధ్యాయులు సైతం అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. సంబంధిత అధికారి అనుమతి లేకుండా ఏ ఉపాధ్యాయుడైన సెలవులో పోయినట్లు తెలిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో డి. ఈ. ఒ కే. నరహరి, మండల విద్యాధికారులు, ఆర్.సి. ఒ లు, గురుకుల, కేజీబివి పాఠశాలల ప్రిన్సిపాల్, క్లస్టర్ హెడ్మాస్టర్ లు, ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలు ధైర్యంగా ఉండండి

### - దేవరకద్ర ప్రజల వెంటనే నేను ఉంటాను - మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో బుధవారము జరిగిన బి ఆర్ ఎస్ పార్టీ మండల కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆల వెంకటేశ్వర్ రెడ్డి అనే వ్యక్తి బ్రతికున్నంత కాలం దేవరకద్ర నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటానని ఆయన తెలిపారు కార్యకర్తలు ధైర్యంగా ఉండండి దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యకర్తలకు,ప్రజలకు అండగా ఉండి కంటికి రెప్పలా కాపాడుకుంటా బాధతో అందరు నన్ను కలవడానికి వస్తున్నారు నేనే మీ మధ్యలోకి రావాలని ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నాం ఈ జీవితం ప్రజా సేవకి అంకితం దేవరకద్ర నియోజకవర్గం ప్రజలు 10 సంవత్సరాల కాలం పాటు సేవ చేయడానికి అవకాశం ఇచ్చారు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రేపటి భవిష్యత్ కోసం స్థానిక సంస్థల 100% బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు గెలవాలే గులాబీ జెండా ఎగరాలే ఒక్క ఎమ్మెల్యే పదవి తప్ప అని పదవుల్లో మనమే ఉన్నాం ఈ పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసాం అభివృద్ధి మీ కళ్ళ ముందు ఉంది నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల గెలుపుకోసం కార్యకర్తలకు అండగా నిలబడి అభివృద్ధి ని వివరిస్తూ గెలిపించుకుందాం ఏ కష్టం వచ్చిన మీకు 24 గంటలు అందుబాటులో ఉంటాననీ మండల నాయకులు ప్రతి గ్రామాన్ని సందర్శించాలి బీఆర్ఎస్ కార్యకర్తలకు భరోసా ఇవ్వాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చెర్మెన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి జెడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోట రాములు రామ సర్పంచ్ మోహన్ గౌడ్ జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు కరుణాకర్ రెడ్డి శ్రీ కురుమూర్తి దేవస్థానం మాజీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి మండల యూత్ అధ్యక్షులు లంకాల రాఘవేందర్ రెడ్డి దేవరకద్ర మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్ రెడ్డి కాటం ప్రదీప్ గౌడ్ ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా అయ్యప్ప పడిపూజ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పట్టణంలోని కురువ గేరి లో కుర్వ గౌడపోళ్ల మల్లేష్ ఇంటిదగ్గర గురు స్వాములు అయ్యప్ప, శ్రీనివాసులు, లక్ష్మయ్య ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్లపూజ, అభిషేకం, మహా మంగళహారతి తదితర పూజ కార్యక్రమాలు జరిపించడం జరిగింది.అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వాములకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఈ మహా పడిపూజ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రాములమ్మ, రాము, శ్రీరామ్, రాజేశ్వరి, లక్ష్మమ్మ, నరసమ్మ, నరేష్, చిన్న నరసింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలి

### - జాయింట్ కలెక్టర్ మోహన్ రావు



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** ఓటరు నమోదు కార్యక్రమం పకడ్బందీగా అమలు చేసేందుకు బీఎల్ఓ లు పకడ్బందీగా అమలు చేయాలి అని జాయింట్ కలెక్టర్ మోహన్ రావు సూచించారు.బుదవారం మండల కేంద్రము లోని తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి నెల 1వరకు నూతన ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని, దీంతో పాటు తప్పు ఒప్పులు, అడ్రస్ మార్పిడి, పేరు, తండ్రి పేరు పుట్టిన రోజు లాంటి సవరణకు అవకాశం కల్పించడం జరిగింది అని అన్నారు. ఈ అవకాశం 18సంవత్సరాలు నిండిన యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ మళ్ళికార్జున రావు గిర్దావారు కిరణ్ కుమార్ బీఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను సన్మానించిన పంచాయతీ కార్యదర్శులు



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** ఇటీవలే నూతనంగా అల్లంపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే విజయుడు ఎన్నిక కావడంతో బుధవారం రోజు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్ల వెంకట్రాంరెడ్డి అల్లంపూర్ ఎమ్మెల్యే విజేడును అల్లంపూర్ నియోజకవర్గం పంచాయతీ కార్యదర్శుల యూనియన్ సంఘం ఆధ్వర్యంలో కర్నూల్ లోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి ఎమ్మెల్సీ ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పైన ఎమ్మెల్సీ ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పంచాయతీ కార్యదర్శులు అశోక్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిచిన అభిమానులు



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే శాసనసభ్యులు జియం ఆర్ మధుసూదన్ రెడ్డి గారిని బుధవారం నాడు మండల అభిమానులు. జి చిన్న నరసింహులు కండక్టర్. వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# అధికారులు పారదర్శకంగా పనిచేయాలి

### - సర్వసభా సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**నర్వ.మేజర్ న్యూస్ :** నర్వ మండల కేంద్రంలో బుధవారం ఎంపీపీ జయరాం శెట్టి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి.నూతన ఎమ్మెల్యే కు అధికారులు సన్మానించారు. అనంతరం ఆయా శాఖల అధికారులు నివేదికను చదివి వినిపించారు.కొన్ని గ్రామాల్లో పని చేసిన ఇంతవరకు బిల్లులు రాలేదని సభలో తెలియజేశారు.వెంటనే బిల్లులు ఇప్పించాలని కోరారు.ఎమ్మెల్యే స్పందించి సంబందిత శాఖ అధికారులు పెండింగ్ బిల్లులు పరిశీలించి వెంటనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామాల్లో అధికారులు పార్టీలకు అతీతంగా పనిచేయాలని ఆదేశించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన వేదిక లో మండల నాయకులు. కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఎమ్మెల్యే శ్రీ హరిని సన్మానించారు. వైస్ ఎంపీపీ వీణ వతి శంకర్.జెడ్పిటీసీ గౌనిజోతి కిరణ్ ప్రకాష్ రెడ్డి.ఎంపిడివో సుదర్శన్.తహశీల్దార్ మల్లారెడ్డి.కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్.చంద్రశేఖర్ రెడ్డి.లక్ష్మీ కాంతరెడ్డి.నీరాజ్.శరణప్ప.శ్రీనివాస్ రెడ్డి.వివేక్ రెడ్డి.జగన్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

### - జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు





**రాజాపూర్, మేజర్ న్యూస్ :** పార్లమెంటు ఎన్నికలకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2024 ఎన్నికల సంఘం సిద్ధమైందని, ఇందుకు సంబంధించి ప్రణాళికను ఎన్నికల సంఘం విడుదల చేసిందని ఈసారి పకడ్బందీగా సవరణను చేపట్టాలని ఎన్నికల సంఘం ఆదేశించిందని ఎలాంటి తప్పుల తడక లేకుండా ఓటరు జాబితాను తయారు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు ఆదేశించారు.బుధవారం రాజాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి, బి ఎల్ ఓలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వచ్చే యేడాది అంతా స్థానిక సంస్థలు, పార్లమెంటు ఎన్నికలు జరుగనున్నాయని, ఈనెల 20వ తేదీ నుంచి ఓటరు నమోదు ప్రక్రియను బూత్‌ల వారీగా బీఎల్‌వోల ద్వారా చేపట్టాలని, 2024 జనవరి 5వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటరు జాబితాకు, ఓటరు కార్డులకు మధ్య వ్యత్యాసం, గుర్తింపు కార్డుల్లో నాణ్యత తక్కువ ఉండే ఫొటోలు, ఇతర ఫొటోల తొలగింపుతో పాటు పోలింగ్ కేంద్రాల పరిధి, హద్దుల నిర్ధారణ వంటి ప్రక్రియను చేపట్టాలని అన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ 18 ఏళ్లు నిండిని వారిని ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. 2024జనవరి1 నాటికి 18 ఏళ్ళు నిండిన యువతీ, యువకులందరికీ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడానికి అర్హులని ఆన్‌లైన్‌లో గానీ, ఆఫ్‌లైన్‌లోగానీ నమోదు చేసుకోవాలని సూచించారు.

# ప్రణాళిక క్రమశిక్షణ విద్యార్థుల భవిష్యత్తుకు పునాది-డి ఈ ఓ రవీందర్



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్:** బుధవారం షాసాబ్ గుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రవీందర్ మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులు ప్రణాళిక, ఖచ్చితమైన క్రమశిక్షణ అలవర్చుకుంటే విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని అన్నారు .పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. సి ఎం ఓ బాలు యాదవ్ మాట్లాడుతూ, ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల సూచనలు సలహాలు పాటించి తరగతి గదిలోనే అనుమానాలను నివృత్తి చేసుకుంటే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అన్నారు. సైకాలజిస్ట్ లక్ష్మణ్ విద్యార్థులను ద్దేశించి మాట్లాడుతూ, సామర్థ్యాల సాధనకు విద్యార్థులు అనుసరించవలసిన మార్గాలు తెలిపారు. చదువు విలువ ఏకాగ్రత గొప్పదనం మంచి ప్రవర్తన వలన లాభాలను చర్చించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సేవ్యా మాట్లాడుతూ, అవగాహన కార్యక్రమం వలన పదవ తరగతి విద్యార్థులు కొత్త విషయాలు ఆలోచనలు నేర్చుకుంటారని అన్నారు. పదవ తరగతి విద్యార్థులను మోటివేషన్ కార్యక్రమాన్ని సామాజిక కార్యకర్త వి యాదగిరి ఏర్పాటు చేసినందుకు అభినందించారు. కార్యక్రమంలో బిపిహెచ్ఎస్ ప్రభుత్వ బాలికల పాఠశాల మరియు షాసాబ్ గుట్ట పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు .

# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** వనపర్తి పట్టణంలో ని వివిధ వార్డుల్లో బుదవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. నాగవరం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. వనపర్తి పట్టణం అభివృద్ధి పనుల్లో భాగంగా 14 వ వార్డులో అండర్ డ్రైన్ కోసం భూమి పూజ చేశారు. వనపర్తి పట్టణం 24వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికై భూమి పూజ చేశారు వనపర్తి పట్టణం 21వ వార్డులో సిసి రోడ్డు కు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.వనపర్తి పట్టణం లో అభివృద్ధి పనులలో భాగంగా 25వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణం కోసం వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘా రెడ్డి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఘన స్వాగతం

## - కోలాటాలు, నృత్యాలతో ఆకట్టుకున్న కళాకారులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొంది కల్వకుర్తికి రావడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. విజయోత్సవ ర్యాలీలో భాగంగా పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న పరిణయం ఫంక్షన్ హాల్ నుండి హైదరాబాద్ చౌరస్తా మీదుగా పాలమూరు చౌరస్తా బస్టాండ్ గచ్చు బావి కూడలి వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో డప్పు వాయిద్యాలు, మహిళలు కోలాటాలు, నృత్యాలు, డీజే డ్యాన్సులు చేస్తూ ఆనందోత్సవాలతో ర్యాలీ కొనసాగింది. ర్యాలీ నేపథ్యంలో ప్రజలు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారు, పూల బొకేలు శాలులతో అడుగడుగున సన్మానాలు సత్కారాలతో విజయోత్సవ ర్యాలీ సాగింది, అనంతర%శీ% క్రేన్ సాయంతో భారీ గజమాలతో ఎమ్మెల్యేను నాయకులు సన్మానించారు. పూల వర్షం కురిపిస్తు ఎమ్మెల్యే నారాయణ రెడ్డి పట్ల ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, తెలంగాణ తల్లి విగ్రహానికి, ఇందిరాగాంధీ విగ్రహానికి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి పార్టీ నాయకులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే నారాయణరెడ్డి పార్టీ శ్రేణులు, అభిమానులతో కలిసి కొద్దిసేపు నృత్యం చేసి అభిమానుల్లో జోష్ నింపారు. పట్టణంలోని హనుమాన్ టెంపుల్, దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు, ర్యాలీ అగ్రభాగన సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాసింగ్ , మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ , అశోక్ రెడ్డి, రాజేష్ రెడ్డి, వెంకటయ్య యాదవ్ లు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు అడుగడుగునా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, అర్జున్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, సుధాకర్, వర్షపాకుల శేఖర్, ఎజాస్, శ్రీధర్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, హనుమ నాయక్, రామ్ రెడ్డి, బాలు నాయక్, సతీష్, శంకర్ నాయక్, గణేష్, షాకీర్, సంతు యాదవ్, కురుమిద్ద శేఖర్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పార్టీ శ్రేణులు, అభిమానులు, పట్టణ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

### - కాంగ్రెస్ నాయకులు వాకిటి నాగరాజ్



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచినటువంటి వాకిటి శ్రీహరికి రెండో విడతలో మంత్రి పదవి ఇవ్వాలని ప్రజల మన్ననలు పొందిన నేతగా బడుగు బలహీన వర్గాల పేదల పెన్నిధి ఆశ జ్యోతిగా ఉన్నటువంటి నాయకుడు కచ్చితంగా తెలంగాణలో ప్రస్తుతము ఉన్నటువంటి ఎమ్మెల్యేలలో అసెంబ్లీలో కేవలం ఒకే ఒక్కడు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా ఉన్నందున మంత్రిగా సముచిత స్థానం కల్పించాలని వాకిటి నాగరాజు అన్నారు.

## రైతుబంధు నమోదు చేసుకోవాలి



**వంగూరు మేజర్ న్యూస్ :** కొత్తగా పట్టాదారు పాస్ బుక్కులు వచ్చిన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని బుధవారం వ్యవసాయ అధికారిని తనూజ తెలిపారు. దరఖాస్తు తో పాటు కొత్తగా వచ్చిన పట్టాదార్ పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్ లను జత చేసి సంబంధిత గ్రామ ఏఈఓ లకు అందజేయాలని ఆమె తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి : జెడ్పీటిసి కెవిఎన్ రెడ్డి



**వంగూరు మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లుజడ్పిటిసి కేవీఎన్ రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ ఉన్నత పాఠశాలను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సొంత డబ్బులతో 20వేల విలువ చేసేపది ఫ్యాన్ లను పాఠశాలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. గ్రామీణ పాఠశాలల్లో కావలసిన సిబ్బంది మౌలిక వసతులు లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురయ్యారు అన్నారు. గ్రామీణ పాఠశాలలో నిరుపేద విద్యార్థులు ఎక్కువగా చదువుతూ ఉంటారన్నారు. వారికి కావాల్సిన వసతులు కల్పించి ప్రభుత్వం వారిని విద్యాధికులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కస్తూర్బా పాఠశాలలోని సమస్యలన్నిటిని పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి ఎంపిటిసి రమేష్ గౌడ్, శంకర్ యాదవ్ విష్ణువర్ధన్ రెడ్డి వేమారెడ్డి జనార్ధన్ గువ్వ శ్రీశైలం సత్తయ్యమల్లేష్ రఫీ గఫూర్ యాదయ్య పాఠశాల ఉపాధ్యాయురాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొందిన సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ ర్యాలీ కార్యక్రమంలో రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో రైస్ మిల్లర్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ని, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ లను శాలువలు కప్పి పుష్ప గుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో భీమ్ రెడ్డి రామ్ రెడ్డి, భీమ్ రెడ్డి నరసింహారెడ్డి, పాపిశెట్టి శీను, సంబురమణ, దుగ్గి వెంకటేష్, వీరేష్, కంది ప్రవీణ్, కృష్ణయ్య, కృష్ణ, దీపక్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రితో సమస్యను చర్చించి, మీకు న్యాయం చేస్తాం

### - దేవరకద్ర ఎమ్మెల్యే జి, మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మక్తల్, నారాయణపేట ఎమ్మెల్యేలు నేను కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చిస్తాం. మీకు న్యాయంజరిగేటట్లుగా చూస్తానని దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి,మధుసూదన్ రెడ్డి తెలిపారు. బుధవారం చిత్తనూరు ఇత్తనాలు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బాధిత గ్రామాల ప్రజలు కలిసి దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డిని ధమగ్నాపూర్‌లో ఎమ్మెల్యేను కలవడం జరిగింది. చిత్తనూరులో నిర్మిస్తున్న ఇత్తనాలు కంపెనీ వల్ల కలిగే నష్టాలను రైతులపై అక్రమంగా మోపిన కేసుల గురించి 22 అక్టోబర్ 2023 జరిగిన సంఘటనపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలని రైతులు కోరారు. శాంతియుతంగా కొనసాగుతున్న ధర్నా పై పోలీసులు లాటి ఛార్జ్ చేసిన బీబాసాన్ని సృష్టించిన



మరికల్ ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి సిఐ రాజేందర్ నాయక్‌లతోపాటు నారాయణపేట డిఎస్పి సత్యనారాయణలను సస్పెండ్ చేయించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. చిత్తనూరు జిన్నారం ఎక్లాస్పూర్ గ్రామాలతో పాటు ఇతర గ్రామాలపై పోలీసులు దాడులను కొనసాగించి రైతులను విపరీతంగా కొట్టడం వల్ల ఆసుపత్రి పాలయ్యామని బాధితులు ఎమ్మెల్యే కు వివరించడం జరిగింది. మొత్తంగా 54 గ్రామాల ప్రజలకు చిత్తనూరులో నిర్మిస్తున్న కంపెనీ వల్ల గాలి కాలుష్యం నీటి కాలుష్యం వాతావరణ కాలుష్యం ఏర్పడి భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందనే విషయం మీకు తెలియంది కాదని విజ్ఞప్తి చేశారు. అట్టి కంపెనీ రద్దు కోసం మీరు అసెంబ్లీలో చర్చించి న్యాయం చేయాలని కోరడం జరిగింది. అక్రమంగా పోరాట కమిటీ సభ్యులపై రైతులపై ఆయా గ్రామాల యువకులపై మహిళలపై పెట్టిన కేసులను ఎత్తి వేయించాలని వారిని కోరడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి మక్తల్, నారాయణపేట ఎమ్మెల్యేలు నేను కలిసి చర్చించి న్యాయం చేస్తామని ముఖ్యమంత్రితో ఈ విషయాన్ని చర్చిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిత్తనూరు ఇత్తనాలు వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు బండారి లక్ష్మయ్య, డి చంద్రశేఖర్, నాగరాజు, లక్ష్మయ్య, మనీ వర్ధన్ రెడ్డి, మురళి, రామచంద్రయ్య, మల్లేష్, ఎన్ జి నరసింహ, ధన్వాడ బాలకృష్ణ, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్‌ను ప్రభుత్వానికి వెంటనే అందజేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్



**గద్వాల మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్(2022-23)కు సంబంధించి సీఎంఆర్(బియ్యం) త్వరితగతిన ప్రభుత్వానికి అందజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ చీర్ల శ్రీనివాస్ మిల్లర్లకు ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ అదనపు కలెక్టర్ చాంబర్ నందు జిల్లా రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 28 రైస్ మిల్లుల యజమానులతో రివ్యూ నిర్వహించి, 2022-2023 ఖరీఫ్, రబీ సీజన్ లకు సంబంధించిన సీఎంఆర్ రైస్ ను ప్రభుత్వానికి వెంటనే అందజేయాలని అన్నారు. గడువులోగా సీఎంఆర్ రైస్ అందించని పక్షంలో మిల్లర్లపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజు మిల్లర్ల నుంచి 20 ఏసీకేలు ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. ఖరీఫ్ కు సంబంధించి వారం రోజుల్లో 100 శాతం బియ్యం సేకరణ జరిగేటట్టు చూడాలని డిస్ట్రిక్ట్ మేనేజర్ సివిల్ సప్లై, డీసీఎస్ఓ లను అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఇంతరవకు ఖరీఫ్(2022-23) సీజన్ కు సంబంధించి 68 శాతం బియ్యం సేకరణ జరిగిందని, ఇంకా 32 శాతం మిల్లర్ల నుంచి రావాలని అన్నారు. జిల్లా ఎన్ ఫోర్స్ మెంట్ బృందంతో ప్రతి మిల్లును క్షుణ్ణంగా పరిశీలించి ఎంత ధాన్యం ఉంది. ఎంతవరకు అందజేశారో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఇంతవరకు ఎలాంటి పురోగతి లేని పుటాన్ దొడ్డికి చెందిన లక్ష్మీ నరసింహా రైస్ మిల్ యజమానులకు రెండ్రోజుల్లో పురోగతి సాధించని యెడల మిల్లును సీజ్ చేయాలని డి టి కేశవ్, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీ మంగమ్మ లను ఆదేశించారు. రబీకి సంబంధించిన ధాన్యం కేటాయింపుల్లో ఉన్న 34 మిల్లర్ల నుంచి డిసెంబర్ 12 నాటికి కేవలం 5 శాతం మాత్రమే బియ్యం సేకరణ జరిగిందని, రబీలో కూడా పురోగతి సాధించాలని అన్నారు. జిల్లాలో రా రైస్ కు సంబంధించిన 30 మిల్లులు పని చేస్తుండగా, బాయిల్డ్ రైస్ కు సంబంధించి 5 మిల్లులు ఉన్నాయని జిల్లా సివిల్ సప్లై అధికారి అదనపు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రేవతి, జిల్లా మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డీటీలు ,కనకయ్య, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** కల్వకుర్తి నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపొందిన సందర్భంగా ఏర్పాటుచేసిన విజయోత్సవ ర్యాలీలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆశాదీప్ రెడ్డి పాల్గొన్నారు. బుధవారం మండల పరిధిలోని తాంద్ర గ్రామంలో ఆశాదీప్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో విజయోత్సవ ర్యాలీకి తరలివచ్చారు, తాంద్ర గ్రామం నుండి కొట్ర మీదుగా కల్వకుర్తి పట్టణానికి చేరుకొని, పట్టణంలోని ప్రధాన కూడలిలో నిర్వహిస్తున్న



విజయోత్సవ ర్యాలీలో కోలాటాలు, ఆటపాటలతో మహిళలు సందడి చేశారు, ఈ సందర్భంగా ఆశాదీప్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు ఈ ప్రాంత అభివృద్ధికి మలుపు అని ఆశాదీప్ రెడ్డి పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ ప్రతి పేదవాడికి అండగా ఉంటుందన్నారు, కాంగ్రెస్ పార్టీతోనే అన్ని హంగులతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు, విజయోత్సవ ర్యాలీలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి కాన్పు ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరగాలి

### - జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్



**నాగర్‌కర్నూల్ ఎడ్యు కేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యా లయంలో డిప్యూటీ డి.ఎమ్.ఎచ్.ఓ. లు, ప్రోగ్రామ్ అధికారులతో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న అన్ని కార్యక్రమాల అమలును విజయవంతం చేయాలన్నారు, గర్భిణీల ఆరోగ్య విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, హైరిస్కు గర్భవతులను తప్పనిసరిగా ప్రాంతీయ ఆసుపత్రులకు పంపించాలని , హైరిస్క్ గర్భవతులను కాన్పు తేదీకి పది రోజులు ముందుగా ఆసుపత్రిలో అడ్మిట్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వంద శాతం కాన్పులు అయ్యే విధంగ పక్కగా ప్రణాళికా ప్రకారం ముందుకెళ్లాలన్నారు, ప్రైవేట్ ఆస్పత్రిలో కాన్పు జరిగితే, ఆ సంబంధిత సిబ్బందిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీవనశైలి వ్యాధులైన అధిక రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్తులకు కాంబినేషన్ డ్రగ్స్ అందుబాటులోకి వచ్చాయని, ఎవరు కూడా ప్రైవేట్ లో వెళ్లకుండ ఈ కాంబినేషన్ మందులు వాడుకునే విధంగా వారికి అవగాహన కలిగించి ప్రోత్సహించాలన్నారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి బుధవారం, శని వారాలలో నిర్వహించే సేషన్ లలో డ్యూ లిస్ట్ ప్రకారం ప్రతి చిన్నారికి వాక్సిన్ అందించిన వెంటనే యూ విన్ పోర్టల్ లో నమొదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ దాసు, ప్రోగ్రాం అధికారులు జిల్లా కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

## పెద్ద మందడి మండలానికి ఉచిత బస్సు ప్రారంభించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలోని మహిళలకు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బుధవారం ఉచిత బస్ ప్రా రంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మీ పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సర్వీసును అందరు సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి మండల సర్పంచ్ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ నారాయణ , మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య , సతీష్ టైలర్ రవి, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ , గట్టు యాదవ్ , మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు ఏడుగురు వ్యక్తుల నుండి15,350/- స్వాధీనం



**మక్తల్,రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతుండగా టాస్కోర్స్ పోలీసులు పక్కా సమాచారంతో దాడులు నిర్వహించి ఏడు గురు వ్యక్తులను పట్టుకోని వారి వద్ద నుండి 15,350/- రూపాయలు, 05 సెల్ ఫోన్లు, 06 బైకులను, పేక ముక్కలను స్వాధీనం చేసుకుని వారిపై గేమింగ్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరిగిందని ఎస్ఐ పర్వతాలు తెలిపారు.